తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

Follow :






# చింతకాని సిండికేట్లు!

## మద్యం సిండికేట్ మాయాజాలం

- ○మంచినీళ్ల కంటే సులభంగా మందు..
- ○పాతాళానికి పడిపోతున్న యువత భవిష్యత్తు!
- ○గరిష్ట విక్రయ ధర కంటే ఎక్కువ రేట్లు ? బహిరంగ దోపిడీ?
- ○వైన్ షాపుల్లో బీర్లు కొరత
- ○ బెల్ట్ షాపుల్లో 50-60 అదనంగా దోపిడీ
- ○సిండికేట్‌గా మారిన అక్రమ మద్యం వ్యాపారం?
- ○మైనర్లు సైతం బీరు బారిన?
- ○ముడుపుల మత్తులో అధికారులు మౌనం?

**చింతకాని, ఏప్రిల్ 16 (జనంసాక్షి)**

చింతకాని మండలం పల్లెల్లో జరుగుతున్నది కేవలం ఒక అక్రమ వ్యాపారం కాదు? అది ఒక సమాజం నెమ్మదిగా కూలిపోతున్న దృశ్యం. బెల్ట్ షాపులు ఇప్పుడు ఒక్కో దుకాణంగా కాకుండా, ఒకే లక్ష్యంతో పనిచేసే సిండికేట్‌గా మారి ప్రజలను బహిరంగంగా దోచుకుంటున్నాయని స్థానికులు వేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఓఖీఖ) అనే నియమం ఇక్కడ కేవలం పేరు మాత్రమే? వాస్తవానికి ప్రతి బాటిల్ ప్రజల జేబుకు మోసం చేస్తున్న సాధనంగా మారింది. మద్యం బాటిళ్లపై అధిక ధరలు వసూలు చేయడం రోజువారీ విషయమైపోయింది. కింగ్ ఫిషర్ లైట్ బీర్ , కింగ్ ఫిషర్ స్టాంగ్ బీర్ వైన్ షాపులో తప్ప చింతకాని మండలం లో గ్రామాల్లో ఏ బెల్ట్ షాప్ లో గరిష్ట చిల్లర ధర కంటే 50నుంచి 60 ఎక్కువ మిగతా 2లో



## మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సత్యావతికి పొంగులేటి పరామర్శ

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సత్యవతిని బుధవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాలు శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం భద్రాచలం పర్యటనకు విచ్చసిన ఆయన ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకున్న లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి సతీమణి లక్ష్మీపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సత్యావతి ని వారి స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రజాపాలనే లక్ష్యం

- ○99 రోజుల ప్రగతి ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే మట్టా రాగమయి
- ○కల్లూరు మండలం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విస్తృత పర్యటన

2లో



## సోమ్లా నాయక్ ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వార్తా లోపలి పేజీలో



## "ప్రజల చెంతకే పాలన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ○ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం
- ○అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**పినపాక, ఏప్రిల్ 16(జనంసాక్షి):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పినపాక మండల స్థాయి సమావేశం జి.వి.ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళిక అమలు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు 20 స్మార్ట్ ఫోన్లను అందజేశారు. మండల స్థాయిలో అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మిగతా 2లో

# ప్రభుత్వ లక్ష్యం పేదల సంక్షేమం

- ○మండల స్థాయి సమావేశంలో ఐటీడీఏ పీవో వెల్లడి"
- ○ జూన్ రెండు నుంచి ప్రతి ఉద్యోగికి బీమా.. ○ ఐటీడీఏ తరపున అదనంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు..

**మణుగూరు, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఐటిడిఏ పిఓ రావు అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మణుగూరు మండలం కిన్నెర కళ్యాణ మండపంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుంది ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మిగతా 2లో









# ప్రజాపాలనే లక్ష్యం

**○99 రోజుల ప్రగతి ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**○కల్లూరు మండలం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విస్తృత పర్యటన**

**కల్లూరు ఏప్రియల్ 16(జనంసాక్షి)**

కల్లూరు మండలం లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గురువారం విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్లూరు మున్సిపాలిటీలో - సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆదేశాలు మేరకు కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు నిత్యవసర సరుకులు, హ్యాండ్ బ్లౌజులు, సేఫ్టీ డ్రెస్సులు అందించగా ఎమ్మెల్యే రాగమయి కార్మికులకు పంపిణీ చేశారు. కప్పల బంధం రహదారి ప్రాంతంలో ఇందిరమ్మ పథకం ద్వారా నూతన గృహం నిర్మించుకున్న కోట తేజ, మల్లయ్య ఇందిరమ్మ గృహాన్ని ఆమె ప్రారంభించారు. కల్లూరు పట్టణం, అంబేద్కర్ నగర్ లో ఉన్న స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయంలో పేద విద్యార్థిని,విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం సహాయం కోసం 51,33,550 లక్షలరూపాయలు స్కాలర్షిప్ చెక్కులను రాగమయి దయానంద్ ద్వారా లబ్ధిదారులకు అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాలీ ని, ప్రతినిధి రామారావు ని, ఫౌండేషన్ కమిటీని అభినందించారు పట్టణంలోని రైతు వేదిక లో " ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా జరిగిన మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 99 రోజుల ప్రణాళికలు ప్రతి గ్రామంలో పట్టణంలో, ప్రభుత్వ



అధికారులు సర్పంచులు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు మండలం, రఘునాథ బంజర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాలకు అందించిన 14 డబుల్ డెస్క్ బెంచీలను ఎమ్మెల్యే రాగమయి ద్వారా పాఠశాల కు అందించటం జరిగింది.స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.రఘునాద బంజార్ గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు . బోడేమల్లె గ్రామం లో కీ " శే " లు కునుసోతూ సోమ్లా నాయక్ దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం లో ఎంపీడీవో చంద్రశేఖర్ తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, అగ్రికల్చరల్ ఏవో రూప, స్థానిక ఎస్సై డి హరిత,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, పోట్రు అర్జున్ రావు, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్, ఉబ్బన రాంబాబు, భూక్యరాంబాయి, దాసరి సుధారాణి, యాస నాగమణి శ్రీకాంత్, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, రఘునాథ బంజార్ సర్పంచ్ కుక్క సుధా రాణి రానా, కర్నాటి వెంకటరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం పేదల సంక్షేమం

## మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న ఐటీడీఏ పీవో

కొత్తగా రెండో విడతలో ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ తరఫున అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. వచ్చే ఏడాదిలో కొన్ని ప్రతిష్టాత్మక పథకాలు తీసుకురాబోతోంది గురుకుల హాస్టల్ లో ఉదయం అల్పాహారం, ప్రభుత్వ. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ద్విచక్ర వాహనాలను వికలాంగులకు ట్రై సైకిల్ ఇవ్వబోతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఏదైనా ప్రమాదం జరుగుతే ఇన్సూరెన్స్ వస్తుంది. అది కూడా కొన్ని సంవత్సరాలు చెల్లించి ఎదురు చూడాలి. కొత్తగా ప్రభుత్వమే ప్రతి ఒక్క ఉద్యోగికి ఇన్సూరెన్స్ చేయబోతుంది. ఆ ఉద్యోగి జీతం నుంచి నెలకు కొంత భాగాన్ని ఇన్సూరెన్స్ కు చెల్లిస్తుంది. ఈ కార్యక్రమాన్ని జూన్ 2 నుంచి ప్రారంభంతోంది. దీనికి ప్రతి గ్రామంలో ఉన్న సర్పంచులు ఉప సర్పంచులు అధికారులు ఇన్సూరెన్స్ గురించి అవగాహన కల్పించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ఏ శాఖలోనైనా సమస్యలు తలెత్తితే వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. దాంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం ఐటిడిఏ కృషి చేస్తుందన్నారు.అనంతరం అంగన్వాడి టీచర్లకు, సూపర్వైజర్లకు చరవాణి తో పాటు 24 ఎస్టీ గ్రూప్ మహిళలకు రూ. రెండు కోట్ల 16 లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఇతర శాఖల అధికారులు, మణుగూరు మండల పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్య దర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సులు, సిస్టర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజల చెంతకే పాలన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రత్యేక అధికారి తాతారావు, తాసిల్దార్ శ్రీనివాస రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. వెంకటేశ్వరరావు, అగ్రికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, మండల ఏఈఈ ఆర్డబ్ల్యూఎస్ ప్రవీణ్ కుమార్, ఏఈ పీఆర్ వంశీ, సీడీపీవో జయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు టీ భద్రమ్మ, సుష్మ, ఎం. సత్యవతి, ఎలక్ట్రిసిటీ ఏఈ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, మండల వెటర్నరీ డాక్టర్ ఉజ్వల, పిహెచ్సీ డాక్టర్ అనిల్, ఆర్ ఒ బీ డి సతీష్, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏపిఎం ఐకెపి విజయ, ఫిషరీ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా కార్మిక పోరాటం ఆగదు

## కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కార్మికుల సమస్యలపై ఐటీసీ యాజమాన్యం దిగొచ్చేంతవరకు రిలేదీక్షలు, మా పోరాటం ఆగదని జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎస్కె.యాకూబ్పాషా, బల్లెం నాగయ్యలు హెచ్చరించారు. గురువారం 22వ రోజుకు దీక్షలు చేరుకోవడంతో దీక్షల్లో మేకల శేషమ్మ, ఆకిని చందర్రావు, సోయం ముత్తమ్మ, ఈసంపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు. దీక్షల్లో కార్మికులకు ఐటీసీ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ సభ్యులు బిట్రా సాయిబాబు, కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ సభ్యులు సింగారపు సతీష్, చుక్కపల్లి బాలాజీ, ఆకినిసర్వేశ్వరరావులు పూలమాల వేసి పోరాటానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూకాంట్రాక్టు కార్మికులు ఎండను సైతం లెక్కచేయకుండా 22 రోజులుగా దీక్షచేస్తున్నా ఐటీసీ యాజమాన్యానికి కనికర కలగడంలేదని, కార్మికుల శ్రమను దోచుకుని లాభాలు సాధిస్తున్న



యాజమాన్యం కార్మిక సమస్యలనుపరిష్కరించేంతవరకు ఈ పోరాటం ఆగదని, అవసరమైతే సమ్మెకు సైతం వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జేఏసీ నాయకులను చర్చలకు పిలవకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని, యాజమాన్యం కార్మికులకుఅన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదన్నారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు కందాల వెంకటరెడ్డి, మర్రి వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, కోడూరు శ్రీనివాసరావు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# మద్యం సిండికేట్ మాయాజాలం

పెడితే దొరుకుతుంది

హార్డ్ లిక్కర్పై ?50 నుంచి ?100 వరకు అదనంగా తీసుకుంటూ, బిల్లులు ఇవ్వకుండా వ్యాపారం సాగుతోంది. ధరలు అడిగితే సమాధానం కాదు, దురుసు ప్రవర్తన ఎదురవుతోంది. గ్రామాల్లో దాదాపు ప్రతి బెల్ట్ షాప్లో ఒకే రేట్లు ఉండటం, ఈ వ్యవస్థ వెనుక ఉన్న సిండికేట్ శక్తిని స్పష్టంగా తెలియజేస్తోంది. "మూడు బీర్లు, ఆరు ఫుల్ బాటిల్స్" అంటూ సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం, నియంత్రణ లేకుండా విస్తరిస్తోంది.

ఇక మరోవైపు కనిపిస్తున్న దృశ్యం మరింత బాధాకరం. తాగునీరు సరిగా అందని పల్లెల్లో, మద్యం మాత్రం ఎప్పుడైనా అందుబాటులో ఉంది. జీవనాధారమైన నీటి కోసం ప్రజలు కష్టపడుతుంటే, మత్తుకు దారి తీసే మద్యం మాత్రం తలుపు దగ్గరే దొరుకుతోంది. ఇది కేవలం పరిపాలన వైఫల్యం కాదు? సమాజపు ప్రాధాన్యతలు ఎటు వెళ్లిపోతున్నాయో చూపించే కఠిన నిజం. ఈ పరిస్థితుల ప్రభావం యువతపై తీవ్రంగా పడుతోంది. భవిష్యత్తును నిర్మించాల్సిన చేతులు, నేడు బాటిళ్లను పట్టుకుని మత్తులో మునిగిపోతున్నాయి. చదువు, లక్ష్యాలు, ఆశలు అన్నీ మెల్లగా కనుమరుగవుతూ, కుటుంబాలు ఆర్థికంగా మరియు సామాజికంగా దెబ్బతింటున్నాయి. ఒక కుటుంబం కూలిపోవడం అంటే ఒక గ్రామం బలహీనపడటం? అదే ఇప్పుడు జరుగుతోంది.అత్యంత కలచివేసే విషయం ఏమిటంటే, మైనర్లు సైతం ఈ మద్యం బారిన పడుతున్నారు. చట్టాలు స్పష్టంగా నిషేధించినప్పటికీ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు మద్యం విక్రయం జరుగుతుండటం గ్రామ భవిష్యత్తుపై చీకట్లు కమ్మేస్తోంది. పుస్తకాల స్థానంలో బాటిళ్లు పట్టే పరిస్థితి వస్తే, అది ఒక తరం కోల్పోతున్న సంకేతం. చిన్న వయస్సులోనే మద్యం అలవాటు పడటం, వారి ఆరోగ్యం మాత్రమే కాదు, వారి జీవితాన్ని కూడా ప్రమాదంలోకి నెడుతోంది.

ఈ మొత్తం వ్యవహారంపై స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. బెల్ట్ షాప్స్ యజమానుల నుంచి ముడుపులు అందుతున్న కారణంగా కొందరు అధికారులు కళ్ళుమూసుకుని కూర్చున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, ముడుపుల మత్తు వల్లే ఈ అక్రమ వ్యవస్థ రోజురోజుకు విస్తరిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. దేవాలయాలు, మసీదులు, పాఠశాలల సమీపంలోనే ఈ షాపులు నడుస్తున్నా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. సిండికేట్గా మారిన బెల్ట్ షాప్స్పై కఠిన చర్యలు తీసుకుని, ఓఖీఖ కంటే అధిక ధరలకు అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని, మైనర్లకు మద్యం విక్రయాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే ఇది కేవలం మద్యం సమస్య కాదు? ఇది ఒక గ్రామం గుండె చప్పుడు.మంచినీరు దొరకని చోట మద్యం ప్రవహిస్తే?



అది అభివృద్ధి కాదు ?

అది నిశ్శబ్దంగా జరుగుతున్న విధ్వంసం అని గ్రామాల్లో ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

# ఉద్యోగుల పోరుబాట

## సమస్య పరిష్కారం కాకపోతే 21 నుంచి దీక్షా శిబిరం



**ఖమ్మం, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :** సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ల విషయంలో నెలలుగా కొనసాగుతున్న ఆలస్యంపై మినిస్టిరియల్ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను తక్షణం పరిష్కరించకపోతే ఈ నెల 21వ తేదీ నుంచి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరం చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, రాష్ట్ర కార్యదర్శి ముజీబ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కమిషనర్ డా. అజయ్ కుమార్‌ను గురువారం కలిసి చర్చలు జరిపారు. ప్రొవిజనల్ సీనియారిటీ జాబితా విడుదలై నాలుగు నెలలు గడిచినా, ఫైల్ ముందుకు సాగకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే 2025లో కోరిన వివరాలను మళ్లీ ఈ నెల 8న అడగడం, వాటిని పంపేందుకు గడువు నిర్దేశించకపోవడం ఉద్యోగుల్లో అనుమానాలు కలిగిస్తున్నాయని తెలిపారు. సెలవులో ఉన్న అధికారి అత్యవసరంగా విధుల్లో చేరి ఫైల్‌ను మళ్లీ ప్రారంభ దశకు తీసుకెళ్లారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఉద్యోగులు పేర్కొన్నారు. ఒకసారి ప్రొవిజనల్ సీనియారిటీ ప్రకటించిన తర్వాత తిరిగి అపాయింట్‌మెంట్ ఆర్డర్లను కోరడం అనవసర జాప్యానికి దారితీస్తోందని విమర్శించారు. ఈ విషయంపై స్పందించిన డా. అజయ్ కుమార్ ఈ నెల 20వ తేదీ వరకు గడువు ఇవ్వాలని, అప్పటిలోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై యూనియన్ నేతలు ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకెళ్తామని, 20వ తేదీ వరకు వేచి చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, మెడికల్ ఫోరం అధ్యక్షుడు కిరణ్, నాయకులు ప్రభాకర్, శివతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.







## సి హెచ్ సి నూతన భవన నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ కే.వి రమణ

**బూర్గంపహాడ్ ఏప్రిల్16 (జనంసాక్షి)**
వర్షాలు మొదలయ్యే లోపు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సిహెచ్సి నూతన భవనాన్ని నిర్మాణం పూర్తి చేయాలని వీఆర్ఎస్ నాయకులు కెవి రమణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు కే.వి.రమణ, తోకల శ్రీనివాస్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ తదితరులు బూర్గంపహాడ్ నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి నిర్మాణాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా కే వి రమణ గత ప్రభుత్వం హయాంలో రేగా కాంతారావు చొరవతో డి ఎం ఎఫ్ టి నిధులు 2. 70 కోట్ల రూపాయలు నూతన భవన నిర్మాణానికి మంజూరు చేయించారని 2023 సెప్టెంబర్ లో శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం నూతన ప్రభుత్వ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సి హెచ్ సి ని ముందుకు తీసుకురావడం జరిగిందని తెలియజేస్తూ.. నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం ఎందుకు నత్తనడకన సాగుతుందో అర్థం కావటం లేదని విచారం వ్యక్తం చేశారు. రాబోవు వర్షాకాలం ప్రారంభంలోపు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. నూతన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ఈ దుస్థితి నుంచి కాపాడాలని లక్షల విలువ చేసే అతి ఖరీదైన సామాగ్రి ప్రజాధనం నీటి పాలు కాకుండ చూడాలని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వీడి నూతన భవన నిర్మాణం ఎందుకు ఆలస్యం జరుగుతున్నదో తగు విచారణ చేసి త్వరితగతిన నూతన భవన నిర్మాణం పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజల తరపున ప్రభుత్వ అధికారులను ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## రైతు సంఘం రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయండి

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 16 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలో ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగు ఏఐకేఎస్ అనుబంద తెలంగాణ రైతు సంఘం మహాసభలకు అన్నపురెడ్డిపల్లి మండలం నుండి రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకటరత్నం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎన్నో సమస్యలతో బాధపడుతున్నారు అని వారందరికోసం ఈ సంఘం పని చేస్తుంది అని అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలి అని యాసంగిలో ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి రోజులు గడుస్తున్న ఇంతవరకు ఒక్క గింజ కూడా కాంట వేయలేదు అని వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే కొనుగోలు కేంద్రాల్లో రైతులతో కలసి నిరసన కార్యక్రమం చేపడతాము అని హెచ్చరించారు. రైతు కోసం జరిగే ఈ రాష్ట్ర మహా సభలకు అధిక సంఖ్యలో రైతులు వచ్చి రైతులు సమస్యలపై గళం విప్పి ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు.





## విజయవంతంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సదస్సు

**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 16(జనంసాక్షి):**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వంశీకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో కె. శ్రీదేవి అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేశారు. తోలుత తెలంగాణ గీతంతో ప్రారంభించిన,ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి జి.జ్యోతి హాజరయ్యారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్య కమం విజయవంతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన సదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సులో అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడం ముఖ్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం కీలకమని, ప్రతి అర్హుడూ పథకాల లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ పి. సంపత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్, ఎంఈఓ మూడ్ శ్రీనివాస్, పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ పి కనకదుర్గ,విధ్యుత్ శాఖ ఏఈ లు ఎస్. వినీల, ఎన్.వి.విక్రమ్, జె.ప్రభాకర్,హౌసింగ్ ఏఈ కె.బిక్కులాల్,ఏపీఎం సత్య వర్ధన్ రాజ్,ఏపీఓ ఆర్.శ్రేదేవి,అరుణ, నాగప్రియాంక, కోటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఏసీపీ సారంగపాణి హెచ్చరిక





**చింతకాని, ఏప్రిల్ 16 (జనంసాక్షి)**
రోడ్డు మీద వాహనం నడిపేటప్పుడు చేసే చిన్న నిర్లక్ష్యం కూడా నిండు ప్రాణాలను బలిగొనాల్సిన పరిస్థితి తీసుకురాగలదని వైరా ఏసీపీ సారంగ పాణి హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన "Arrive Alive Road Safety Campaign–2006" 2006" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని బసాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. గ్రామ సర్పంచ్ ఆవుల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, వాటిలో ఎక్కువ భాగం డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ఒక్క క్షణం అజాగ్రత్త ఒక కుటుంబాన్ని జీవితాంతం విషాదంలో ముంచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ పెట్టుకోవడం మాత్రమే కాకుండా దాని పట్టీ బిగించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ప్రమాద సమయంలో తలను రక్షించేది హెల్మెట్ మాత్రమేనని, అది ప్రాణాలకు కవచంలాంటిదని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి చర్యలు కేవలం మన ప్రాణాలనే కాదు, ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఆటోలు నడిపే వారు రాత్రివేళల్లో రిఫ్లెక్టర్లు, రేడియం స్టిక్కర్లు వినియోగించాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడగలవని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కన్నా ముందే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ భద్రతను తామే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్, ఎస్సై వీరేందర్, ఏఎస్ఐ సువర్ణ బాబు, ఉప సర్పంచ్ చంద్రకాంత్ నర్సరావు, చింతకాని పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# లబ్ధిదారులకు పథకాలు అందేలా అధికార యంత్రాంగం పనిచేయాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి



**బీబీనగర్ (జనం సాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ సర్పంచులు చొరవ చూపి ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులకు పూర్తి సహకారం అందిస్తూ సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాలు సులభంగా సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా అమలవుతున్న ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజలకు అందే సేవలు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో తలెత్తే సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కరించాలని సర్పంచులకు సూచించారు. ప్రజల నుండి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సీఐ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోటు బుక్స్ , అభ్యాసన సామాగ్రి అందజేత

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
యూత్ ఫర్ సేవా నల్గొండ చాప్టర్ వారు దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కిట్ డ్రైవ్ నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ఒక సంవత్సరం సరిపడా నోట్ బుక్స్, అభ్యాసన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొల్లెద్దు రామకృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, సీనియర్ వాలంటీర్ యూత్ ఫర్ సేవ పిల్లలను ఉద్దేశించి మాట్లడుతూ వారి లక్ష్యాలను సాధించడానికి కష్టపడి చదువుకోవాలని యూత్ ఫర్ సేవ ద్వారా ఇచ్చిన బ్యాగ్, పుస్తకాలని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని ,గణిత ఉపాధ్యాయులు, సురేందర్ నాగేంద్ర చారి, యూత్ ఫర్ సేవ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్, విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి సొంత గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని,వచ్చే సంవత్సరం నుండి ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా ప్రతి వారం సైన్స్ తరగతులు ఏర్పాటు ప్రయత్నం చేస్తామని, యూత్ ఫర్ సేవా భారతదేశం అంతటా విద్యా , వైద్యం, నైపుణ్య శిక్షణ, పర్యావరణ అంశాలపై నిర్వహిస్తున్న వివిధ సేవ కార్యక్రమాలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదిమల్ల రాజు, సిరికొండ లక్ష్మణ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 16(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ, కమిషనర్ పూర్ణచందర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై అన్ని శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం,పథకాల అమలు పై చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జుబేరియా తబసుమ్, కౌన్సిలర్లు, అన్ని శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



**బీబీనగర్ (జనం సాక్షి):**
జిల్లా స్థాయి ఎస్ఎఫ్ఐ విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు కోరారు. మే 2 నుండి 10 తేదీల్లో జరిగే జిల్లాస్థాయి ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ బీబీనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ అధ్యయనం పోరాటం నినాదంతో శాస్త్రీయ విద్యా విధానంపై విద్యారంగ సమస్యలపై పోరాటం నిర్వహిస్తున్న సంఘముగా , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన విద్యా విధానాల మూలంగా విద్యారంగం రోజు రోజుకు మరింత దిగజారుతుందని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులకు చదువులకు దూరం చేస్తావున్నది హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థులను రోడ్లపాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లోకదాసు పవన్ , మండల నాయకులు నర్సింహ, లోకేష్, కళ్యాణ్, సాయివిగ్నేష్ ,చందు, యోగేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

## చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్, ఏప్రిల్ 16(జనంసాక్షి)**
విద్యార్థులను ఇంటి నుంచి పాఠశాలకు, తిరిగి క్షేమంగా ఇళ్లకు చేర్చే బాధ్యత డ్రైవర్లదేనని, బస్సులను అత్యంత జాగ్రత్తగా నడపాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా, రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి స్కూల్ బస్సుకు ఖచ్చితంగా ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలని స్పష్టం చేశారు. డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని, ముఖ్యంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యపానం చేయకూడదని హెచ్చరించారు. నిబంధనలను పాటిస్తూ విద్యార్థుల భద్రతకు కట్టుబడి ఉంటామని డ్రైవర్ల చేత సిఐ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ట్రినిటీ స్కూల్ ప్రైమరీ విభాగంలోని బోధనా పద్ధతులను, బోధనా పరికరాలను సిఐ పరిశీలించారు. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల విజ్ఞానమే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే.వీ.బీ. కృష్ణారావు, ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఎస్ఐలు అజయ్, భార్గవ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## మండల ప్రత్యేక అధికారి బాలునాయక్



**నూతనకల్ ఏప్రిల్16 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉందని మండల ప్రత్యేక అధికారి బాలునాయక్ కోరారు గురువారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత అధ్యక్షతన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు చేపట్టే కార్యక్రమాలు లబ్ధిదారుల వివరాలను సమావేశంలో వెల్లడించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు సంక్షేమ పథకాలు అమలు అయితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంతో సమావేశాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి సీఐ నరసింహారావు స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**బీబీనగర్ (జనం సాక్షి):**
వామపక్ష పార్టీలు , వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. గురువారం బీబీనగర్ మండల పరిధిలోని మొగ్ధంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన పరిస్థితుల్లో మార్పు తెచ్చి, రెండు పూటలా తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కూలీలు తింటున్న కంచాన్ని గుంజుకున్నట్టు మోడీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని అన్నారు. కాయ కష్టం చేసిన 200 రూపాయలు రాని ఉపాధి హామీలో అనేక రకాలైన జీవోలు తెచ్చి కార్మికులను కష్టాలపాలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ– కేవైసీ విధానం తెవడంవల్ల పని ప్రదేశంలో నెట్టు సరిగ లేక, కూలీల ఫోటోలు రాక నానా తిప్పులు పడుతున్నారని అన్నారు. ఈ– కేవైసీలో ఫోటో రాకపోతే ఆరోజు కూలీకి తీసుకునే పరిస్థితి లేదని ఆవేదన వెలుబుచ్చారు. కొత్త జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళ్లు, మెడికల్ కిట్టు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ఎంపిడిఓ ఆఫీసుల ముందు ఈ నెల 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, కార్మికులు మట్ట పద్మ, వెంకటమ్మ, అంజమ్మ, మానస, సిలివేరు మంజుల , కవిత, గౌరుకంటి అరుణ, క్రిష్ణవేణి, పద్మ, లలిత, గుండు యాదమ్మ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత - జీవన రక్షణ: సర్పంచులు, ఆటో డ్రైవర్లకు అవగాహన

**పెద్దవూర, ఏప్రిల్ 16 జనంసాక్షి**
రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పెద్దవూర ఎస్సై ప్రసాద్ అన్నారు. గురువారం పెద్దవూర మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఓఖఆూ ఆఫీస్)లో ఎంపీడీవో ఉమాదేవి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు

**నిబంధనలు తప్పనిసరి:**
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలి.

**యువత జాగ్రత్త:**
అతివేగం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడటం వంటి అలవాట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిపై గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించాలని కోరారు.

**మద్యం సేవించి వాహనం నడపరాదు:**
ప్రాణాపాయానికి ప్రధాన కారణమైన 'డ్రింక్ అండ్ డ్రైవ్' పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. సర్పంచుల బాధ్యత: ప్రతి గ్రామంలో సర్పంచులు, కార్యదర్శులు చొరవ తీసుకుని రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాద రహిత మండలంగా పెద్దవూరను తీర్చిదిద్దగలం." - ఎస్సై ప్రసాద్ ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆటో డ్రైవర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పై సమీక్ష సమావేశం

**కనగల్లు, ఏప్రిల్ 16 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాలలో అమలు జరుగుతున్న గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం, మహిళా సంఘాలకు ఇందిరమ్మ బీమా పథకం, పావులా వడ్డీ, రైతు భరోసా, పంటల రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగింది. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పలు గ్రామాలలో జరుగుతున్న రోడ్లు, మహిళా సంఘాల భవనముల నిర్మాణాలపై పి ఆర్ ఏ ఈ రామకృష్ణ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ, ఐసిడిఎస్, ఎన్ఆర్ఈజీఎస్, వెటర్నరీ, పలు శాఖల నివేదికలను అధికారులు సమావేశంలో చదివారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి పనుల పురోగతి పై అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా పనిచేయాలని ఎంపీడీవో పుట్టా సతీష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయానికి కూల్ వాటర్ ఫిల్టర్ బహుకరణ

**నూతనకల్ ఏప్రిల్ 16 (జనంసాక్షి)**
వేసవి కాలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహాన్ని తీర్చేందుకు తాళ్ళసింగారం గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ దంపతులు తమ స్వంత ఖర్చుతో కూల్ వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ ఫిల్టర్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత కు బహుకరించారు వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని గమనించిన సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ దంపతులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావించి ఈ కూల్ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజల కోసం చేసిన ఈ మంచి కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు స్థానిక ప్రజలు, కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల సభ

### మండల ప్రత్యేక అభివృద్ధి అధికారి విజయేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల సభ సమావేశం ఇన్చార్జ్ ఎంపిడిఓ సుదీర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మండల సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక అమలుకు సభలు సమావేశాలే వేదిక అని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు చేరేలా గ్రామ వార్డు సభలను సమగ్రంగా నిర్వహిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు అధికారులు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, ఇంచార్జ్ ఎంపిడిఓ సుధీర్ కుమార్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ అజ్మీరా రమేష్, స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్యాద్రి, పంచాయతీరాజ్ ఏఈ ఇందిరా, మండల వ్యవసాయ అధికారి జానకిరాములు, విద్యుత్ శాఖ ఏఈ దేవోజి, సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులకు వరి ధాన్యం అమ్మి మోసపోవద్దు

### మోటకొండూరు తహసిల్దార్ రాజేంద్రప్రసాద్

**మోటకొండూరు, ఏప్రిల్ 16 (జనంసాక్షి)**



రైతులు వరి ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్మి మద్దత్తు ధర పొందాలని మోటకొండూర్ తహసిల్దార్ రాజేంద్రప్రసాద్, ఆబిద్నగర్ సర్పంచ్ నాయిని అమరావతి రామచంద్రారెడ్డి లు అన్నారు.గురువారం వారు నూతన గ్రామ పంచాయతీ ఆబిద్ నగర్ లో ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీకి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్యమహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలేరు సహకార కో-ఆపరేటివ్ బ్యాంక్ వెంకట రెడ్డి , ఆర్ ఐ లు ఆసీఫ్, రామారావు, పంచాయతీ కార్యదర్శి ఉమేష్,ఉపసర్పంచ్ సాయిరెడ్డి కృష్ణారెడ్డి , వార్డు సభ్యులు సంగు రవీందర్ రెడ్డి, సంగు మంజుల శ్రీనివాస్ రెడ్డి, యెగామటి నర్సిరెడ్డి , నాయిని జానమ్మ, సామ అజంతా రవీందర్ రెడ్డి , అమ్మనబోలు సర్పంచ్ మామిడి నర్సమ్మ మల్లయ్య, ఉప్పసర్పంచ్ కోలా కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదుల ప్రారంభం

**బీబీనగర్ (జనం సాక్షి):**
మండలంలోని గూడూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు నిమిత్తం గ్రామానికి చెందిన గూడూరు జగన్మోహన్ రెడ్డి, భారతమ్మల జ్ఞాపకార్థం నిర్మించిన మూడు తరగతి గదులను గురువారం వారి కుమారుడు గూడూరు సహజానంద రెడ్డి గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, దంతూరి రాణి, కసగాని అరుణ,అంకర్ల శ్రీనివాస్ తలుపు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, బింగి లావణ్య రమేష్ , మాజీ ఉపసర్పంచ్ బోయపల్లి నరసింహ రెడ్డి, పరమేష్ గౌడ్, గూడూరు సంజీవరెడ్డి, శివ కోటి మాధవాచారి పాల్గొన్నారు.



## రైతు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం - మర్రిగూడలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### రైతులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ సర్కార్.. మద్దతు ధర + రూ.500 బోనస్

మర్రిగూడ, ఏప్రిల్ 16 (జనం సాక్షి)
రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో మర్రిగూడ మండల వట్టిపల్లి గ్రామంలో ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో దొడ్డురకం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, మార్కెట్ డైరెక్టర్లు, అన్ని గ్రామాల సర్పంచులు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక రైతు సేవా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కేంద్రం ద్వారా మండలంలోని వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, ఇది రైతు పక్షపాత ప్రభుత్వానికే సాధ్యమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు ప్రభుత్వం దొడ్డురకం వడ్లకు క్వింటాలుకు రూ. 2399/- మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, సన్నరకం వడ్లకు రూ. 2499/-తో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500/- బోనస్ ఇస్తూ రైతులకు భరోసా కల్పిస్తోంది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా మన కాంగ్రెస్ సర్కార్ రైతులకు అండగా నిలుస్తోందని మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి కొనియాడారు.దళారుల దోపిడీకి చెక్ పెట్టి, పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర ఇచ్చేదే మన రైతు ప్రభుత్వం. గత ప్రభుత్వాల హయాంలో రైతులు ధర కోసం ధర్నాలు చేయాల్సి వచ్చేది. కానీ నేడు ముఖ్యమంత్రి ఇంటి వద్దకే కొనుగోలు కేంద్రాలు తెచ్చి, బోనస్ ఇచ్చి రైతు రుణం తీర్చుకుంటున్నారు. రైతులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు మేకల జగన్ మోహన్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జమ్ముల వెంకటేష్ గౌడ్, గంట మల్లేష్, సర్పంచులు శిరసావాడ బిక్షం, కొడలా వెంకట్ రెడ్డి, పాదం రవి, అయితగోని వెంకటయ్య, రామావత్ లక్ష్మణ్, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, జంగిలి రవి, మల్లిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచులు మేతరీ







శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునగాల జాగాల్ రెడ్డి, బూడిద బిక్షం, ఉప్పునుతుల మల్లయ్య, కొట్టం శ్రీనివాస్, నందికొండ లింగారెడ్డి, సిలువేరు యాదయ్య, సిర్పంగి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు సలవోజు బిక్షమాచారి, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్యార వెంకటేష్, రవి, వంపు రామ్ చరణ్, ఏఈఓ, పాక్స్ సెక్రటరీ, సిబ్బంది పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మర్రిగూడ మహిళా సమైక్యలో గందరగోళం

❑కొత్త బైలా అమలు కాకపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం?
❑మహిళా సాధికారతకు ప్రభుత్వం కొత్త నిబంధనలు...
❑మర్రిగూడలో మాత్రం పాత పద్ధతులకే పట్టం




**మర్రిగూడ, ఏప్రిల్ 16 (జనంసాక్షి)**
మహిళా సాధికారత కోసం సెర్ప్ విడుదల చేసిన కొత్త బైలా మర్రిగూడ మండలంలో అమలుకు నోచుకోవడం లేదు. దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ప్రభుత్వం కొత్త నిబంధనలు తెస్తే, వాటిని అమలు చేయించాల్సిన యంత్రాంగమే మొద్దు నిద్ర పోతోంది. సెర్ప్ కొత్త బైలా అమలు కాకపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణంగా మర్రిగూడలో మహిళా సమైక్య గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సెర్ప్ విడుదల చేసిన కొత్త బైలా అమలు చేయించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. మండల సమాఖ్య సిబ్బంది పర్యవేక్షణ లోపం వల్లే మర్రిగూడ మహిళా సమైక్యలో ఈ పరిస్థితి ఏర్పడింది.

**సెర్ప్ కొత్త బైలా 14.3 ఉల్లంఘన - అధికారుల వైఫల్యం:**
సెర్ప్ కొత్త బైలా 14.3 ప్రకారం పాలకవర్గ సభ్యుల గరిష్ఠ పదవీకాలం 3 సంవత్సరాలు మాత్రమే. కానీ మర్రిగూడ మండలంలోని యరుగండ్లపల్లి గ్రామంలో 2008 నుండి 2026 వరకు కొనసాగుతున్న గ్రామ సమైక్య అధ్యక్షురాలు ఇప్పటికీ పదవిలో ఉన్నారు. 3 ఏళ్ల నిబంధనను అమలు చేయించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.
కొత్త నిబంధనల ప్రకారం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న మహిళలు, సర్పంచులు, వార్డు మెంబర్లుగా ఎన్నికైన మహిళలు ఈ పదవుల్లో ఉండడానికి వీలు లేదు. అయినా ఈ నిబంధనను అమలు చేయించడంలో అధికారులు విఫలమయ్యారు.

**1/3 రొటేషన్ గాలికి:**
ప్రతి సంవత్సరం 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేయాలన్న నిబంధనను అమలు చేయించాల్సిన అఅలు కనీసం సమావేశాల మినిట్స్ కూడా చెక్ చేయడం లేదు. "అంతా మామూలే" అని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నారు.

**లాటరీ విధానంపై శిక్షణ లేదు:**
మొదటి సారి ఎన్నికల్లో లాటరీ పద్ధతి ద్వారా పదవీ కాలాలు నిర్ణయించాలని రూల్ ఉన్నా, దీనిపై పాలకవర్గానికి అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పుడు ప్రస్తుతం ఉన్న మర్రిగూడ మహిళా సమైక్యలో కొత్తగా ఎన్నికైన వారి పదవీకాలం కూడా ముగుస్తున్నది.

**క్షేత్రస్థాయికి వెళ్లని అధికారులు:**
సెర్ప్ నిబంధనలను అమలు చేయించాల్సిన మండల సమాఖ్య ఏపీఎం , సీసీ, వివోఏ లు క్షేత్రస్థాయికి వెళ్లకపోవడం, వెళ్లినా రికార్డులు తనిఖీ చేయకపోవడమే ఈ గందరగోళానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. "అధికారులు తమ విధులు నిర్వర్తిస్తే పాలకవర్గం నిబంధనలు పాటిస్తుంది. ఇక్కడ అధికారులే నిబంధనలను గాలికొదిలేశారు" అనే ఆరోపణలు వస్తున్నాయి.

**ఎస్ హెచ్ జి సభ్యుల ఆవేదన:**
"కొత్త బైలా గురించి మాకు ఎవరూ చెప్పలేదు. పదవుల్లో ఉన్నవారు దిగిపోవడం లేదు, అధికారులు దిగిపోమని చెప్పడం లేదు. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి?" అని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

**డిమాండ్:**
సెర్ప్ కొత్త బైలా అమలు చేయించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, వెంటనే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని మర్రిగూడ మహిళా సమైక్యలో ఎన్నికలు నిర్వహించి, 3 ఏళ్ల నిబంధన, 1/3 రొటేషన్ అమలు చేయించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## ఆలైవ్-అరైవ్ కార్యక్రమం పై ఆటో డ్రైవర్లకు అవగాహన

కనగల్లు, ఏప్రిల్ 16 (జనంసాక్షి)
అలైవ్-అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సై కే రాజు రెడ్డి గురువారం పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు రెడ్డి మాట్లాడుతూ పరిమితికి మించి ప్రజలను ఆటోలు ఎక్కించకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటో నడప రాదని, ఆటోకు ఉండాల్సిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, రోడ్డుపై ఆటోలు నడిపే సమయంలో పెద్ద శబ్దంతో కూడిన రికార్డ్ బాక్సులు ఉపయోగించే ఉపయోగించకూడదని డ్రైవర్లకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడుపుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**యాదాద్రి భువనగిరి జిల్లా ,తుర్కపల్లి ఏప్రిల్16 (జనం సాక్షి)**
తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ బిర్రు బాల మల్లయ్య,ట్రస్టు అడ్వైసర్ సెర్ల అనిల్ మరియు ముఖ్య అతిథిగా ఏ భాస్కర్ రెడ్డి విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా బిర్రు మల్లయ్య మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం,నిత్య అవసరాల వస్తువుల పంపిణి,ఎండాకాలంలో అనేక చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశాము అని తెలిపారు .బిర్రు బాల మల్లయ్యను, సేర్ల అనిల్ ను అతిథిగా విచ్చేసిన భాస్కర్ రెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు రాబోయే కాలంలో ఈ ప్రాంతంలో గోషాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు .ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం చాలా ఆనందం అభినందించ తగ్గ విషయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రభులింగా,పుట్ట మల్లేష్,స్థానికులు ప్రయాణికులు పాల్గొన్నారు.

## గోశాలలో గోవులకు శీతల సౌకర్యం -మూడు ఫ్యాన్ లు అందజేత

**హాలియా, ఏప్రిల్ 16**
**జనం సాక్షి:**
హాలియాలోని షిరిడి సాయి మందిర పరిధిలో ఉన్న గోశాలలో గోవులకు శీతల సౌకర్యం కల్పించేందుకు మూడు ఫ్యాన్ లను పోనాటి చైతన్య, లక్ష్మి మానస దంపతులు శ్రీ లక్ష్మి వెంగమాంబ ఎంటర్ప్రైజెస్ ద్వారా ఇట్టి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులు దాతల సేవాభావాన్ని అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుడి కమిటీ అధ్యక్షుడు తేలపోలు శేఖర్, సభ్యులు సక్రు నాయక్, శివకుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.






## బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని విజయవంతం చేయండి డాక్టర్ ముువ్వ రామారావు

**హాలియా జనంసాక్షి ఏప్రిల్ 16**
హాలియా (16 ఏప్రిల్ 2026): ఈ నెల 24న హాలియా పబ్లిక్ స్కూల్ అంగడి బజార్లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్కు చెందిన కళాకారులు "బుద్ధునితో నా ప్రయాణం" నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ మువ్వ రామారావు పిలుపునిచ్చారు గురువారం నాడు హాలియా పబ్లిక్ స్కూల్లో గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ

## యువత ఉచిత విదేశీ విద్యను సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్ రోడ్డు విష్ణు షాపింగ్ మాల్ లో గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఐడేర్ ఓవర్సీస్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇన్ ఇటలీ కన్సల్టెన్సీని నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలో గ్రామీణ పేద మధ్యతరగతి ప్రజలు, యువత ఎక్కువ సంఖ్యలో ఉంటారని విదేశాలకు వెళ్లే యువత ఆర్థిక భారంతో ఇబ్బందులు తలెత్తకుండా సాధారణ ఫీజుతో ఐడేర్ ఓవర్సీస్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇన్ ఇటలీ కన్సల్టెన్సీ వారు నిర్వహించే అవకాశాన్ని గ్రామీణ చదువుకున్న యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కన్సల్టెన్సీలో 100 శాతం స్కాలర్షిప్ అవకాశం ఉంటుందన్నారు. యూనివర్సిటీ అందించే స్కాలర్షిప్ లోనే హాస్టల్, వసతి ఖర్చులన్నీ పూర్తిగా కవర్ అవుతాయన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో విదేశాలకు ఉన్నత చదువుల కోసం పేద విద్యార్థులు వెళ్లే కన్సల్టెన్సీ రావడం ఎంతో సంతోషకరం అన్నారు. అనంతరం ఐడేర్ ఓవర్సీస్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇన్ ఇటలీ మేనేజర్ చరణ్ రాథోడ్, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ చరణ్ రాథోడ్ అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, రమావత్ శివ, సర్పంచులు సేవా నాయక్, రాము నాయక్, సుక్య నాయక్, రతన్ నాయక్, భీమ్ సింగ్, జగన్ నాయక్, శ్రీను నాయక్, మహేష్ నాయక్, ఊరే నరేష్, గంధం సురేష్, ఏకుల సురేష్, మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా ,తుర్కపల్లి, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**
తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన ఉడుత బాలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి బొత్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ ఇమ్మడి బాలరాజు, నాయకులు నక్కల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# ఒక క్షణం నిర్లక్ష్యం - జీవితాంతం పశ్చాత్తాపం





○ ప్రజలు చట్టాన్ని భయంతో కాదు, బాధ్యతతో పాటించాలి
○ ఇది అజ్ఞానం కాదు?ఇది తెలిసీ చేస్తున్న నేరం..
○ప్రమాదం జరిగితే ప్రాణం ఒక్కటే కన్నీళ్లు ఎన్నో కుటుంబాలవీ..

**మణుగూరు, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
వేగం కాదు జీవితం ముఖ్యం. గమ్యం కాదు సురక్షితం ముఖ్యం.మార్పు ప్రభుత్వంతో కాదు? పోలీసులతో కాదు? మనతోనే మొదలవ్వాలని డి.ఎస్.పి వంగా రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం డివి రాయల్ ఫంక్షన్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వేగంగా దూసుకొచ్చిన వాహనం ఇద్దరి మృతి""హెల్మెట్ లేక బైక్ ప్రమాదం యువకుడు మృతి" అతి వేగంతో రెండు వాహానాలు ఢీ నవ జంట అనంతలోకాలకు...ఇవి కేవలం వార్తలు కావు? ఎవరో ఒకరి ఇంట్లో ఆర్పిన దీపాలు.అయ్యో పాపం ఎంత ఘోరం అంటాము కానీ మన ఇంట్లో వాళ్ళకి జాగ్రత్తగా వెళ్ళమని చెప్పము.
రోడ్డు ప్రమాదాలు దేవుడు రాసిన విధి కాదు? మన చేతుల్తో చేసుకునే తప్పిదాల ఫలితమే ..రోడ్డు ప్రమాదం జరిగితే ఒకరు చనిపోతారు..వంద మంది చూస్తారు.మరుసటి రోజు మరిచిపోతారు. కానీ ప్రజల్లో మార్పు రావడం లేదన్నారు. మనం మారాలి మనతో పాటు సమాజం మారుతుంది అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. సీఐ నాగబాబు మాట్లాడుతూఎన్ని అవగాహన కార్య క్రమాలు చేసినా ఎన్ని హెచ్చరికలు పెట్టినా ప్రజల్లో మార్పు రావడం లేదు నాకు ఏమీ కాదు" అన్న అహంకారం ఎదుటి వారి ప్రాణాలు తీస్తోంది.ఇవి ప్రమాదాలు కాదు?ప్రమాదాన్ని ఆహ్వానించే అలవాట్లు. ఒక్కరు చేసిన తప్పు ఇంకొక కుటుంబానికి ముప్పు కలుగుతోంది.రోడ్డు ప్రమాదం జరిగితే ప్రాణం ఒక్కటే కన్నీళ్లు ఎన్నో కుటుంబాలవీ.. చట్టం తెలుసు.. ప్రమాదం తెలుసు.. ప్రాణం విలువ తెలుసు?కానీ హెల్మెట్ పెట్ట కుండా బైక్ నడిపితే "స్టైల్" సిగ్నల్ దాటితే "స్మార్ట్‌నెస్" మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే "మగతనం"అని భావిస్తున్నం త కాలం రోడ్డు ప్రమాదాలు ఆగవు.ఇది అజ్ఞానం కాదు?ఇది తెలిసీ చేస్తున్న నేరం.ఒక్క వాహనదారుడి తప్పు మరో నిరపరాధిని శవంగా మార్చుతోంది. సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే చట్టాలు కఠినంగా ఉండాలి కానీ మన ఆలోచనలు ఇంకా కఠినంగా మారాలి. రోడ్డు మీద నడిచేది మన ఒక్కడి జీవితం కాదు?మన ముందు వెనుక ఉన్న ప్రతి ప్రాణానికి మనం బాధ్యులమే.ఈ రోజు మీరు జాగ్రత్త పడ్డారంటే? రేపు ఒక కుటుంబం నవ్వుతూ ఉంటుంది.ఒక ప్రమాదం ఎన్నో జీవితాలపై ప్రభావం చూపుతోంది.రోడ్డు భద్రత ఒక బాధ్యతగా భావించాలి. ప్రజలు చట్టాన్ని తప్పించుకునే మార్గాలు కాదు, పాటించే మనస్తత్వం పెంచుకోవాలి"నాకు ఏమీ కాదు" అనే అహంకారాన్ని రోడ్డు పక్కనే వదలాలి రోడ్డు ప్రమాదం అనేది ఒక యాక్సిడెంట్ కాదు?ఇది నిర్లక్ష్యానికి వచ్చిన మరణ శిక్ష లాంటిదని భావించాలన్నారు.

**ఎక్కడ తప్పు**

**జరుగుతోంది?: ఒక్కసారి కదా అన్న నిర్లక్ష్య వేగం..**
ఇక్కడ ఎవరు చూడరు అన్న సిగ్నల్ లెక్కచేయని ధైర్యం.. హెల్మెట్, సీటుబెల్ట్‌ను బాధ్యతగా కాక శిక్షగా భావించడం.మద్యం సేవించి వాహనం నడపడం మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూనే డ్రైవింగ్ఈ చిన్న తప్పులే? పెద్ద సమాధులకు దారి తీస్తున్నాయి. ఒక వాహనదారుడి నిర్లక్ష్యం వల్ల తల్లిదండ్రులు కొడుకును కోల్పోతున్నారు భార్య భర్తను కోల్పోతుంది చిన్న పిల్లలు అనాథలవు తున్నారు రోడ్డు ప్రమాదం ఒకరి ప్రాణమే కాదు? ఒక కుటుంబ భవిష్యత్తునే హరిస్తోంది.ఒక ప్రమాదం ఎన్నో జీవితాలపై ప్రభావం పడుతోంది...

**మార్పు కావాలంటే - కఠిన నిర్ణయాలు అవసరం:**
హెచ్చరిక బోర్డుల్లేని మలుపులు
అర్థాంతరంగా వదిలేసిన రోడ్డు పనులు
ప్రమాద ప్రాంతాలపై చర్యలు లేని యంత్రాంగం
గుంతలతో నిండిన రహదారులు
సరిగా కనిపించని సిగ్నల్స్
రోడ్డు పక్కన అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లు
చట్టాన్ని అమలు చేయడంలో రాజీ పడకూడదు

**ప్రజలు చట్టాన్ని భయంతో కాదు, బాధ్యతతో పాటించాలి.**
అనంతరం ఆటో డ్రైవర్లకు కోసం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా డిఎస్పి రవీందర్ రెడ్డి సిఐలు ఎస్సైల కు కంటి వైద్యులు సంజీవరావు కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్ రెడ్డి సిఐ నాగబాబు, ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ గౌరీ ప్రసాద్, సంజీవరావు,సునీల్ కుమార్ , ఎస్సైలు కానిస్టేబుల్ కార్యాలయ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయండి

### జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి

**చంద్రుగొండ, ఏప్రిల్ 16( జనంసాక్షి ):**
ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని దానికి అనుగుణంగా గ్రామాలలో అధికారులు ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. శుక్రవారం చంద్రుగొండ రైతు వేదికలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దామరచర్ల లో ఉన్నటువంటి పాఠశాలను గ్రామంలోకి మార్చాలని గ్రామస్తులు వినతి చేశారు. అదేవిధంగా పాలెం పాఠశాలలో ఏడవ తరగతి వరకు ఉండగా దాన్ని 8వ తరగతి వరకు పెంచాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు ఎంపీడీవో అశోక్ వ్యవసాయ శాఖ అధికారి వినయ్ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అమ్మే వారిపై కేసులునమోదు

### 16లీటర్ల నాటుసారా స్వాధీనం



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 16 (జనంసాక్షి)** నాటుసారా అమ్ముతున్న నలుగురిపై కేసులు నమోదు చేసి 16లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం గురువారం తెలిపారు. జిల్లా అబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ పర్యవేక్షణలో సీఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాటుసారా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 16 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నాటుసారా, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు అల్లూరి సీతారామరాజు, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.




## నిత్య కృషీవలుడికి పట్టాభిషేకం

### జెఎన్టీయూ హెచ్ పాలకమండలిలో డా. కాటేపల్లి నవీన్ బాబు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
జీవితాన్ని కృషితోనే గెలిచే వ్యక్తులకు గౌరవం స్వయంగా వస్తుంది. అలాంటి నిత్య కృషీవలుడైన ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుకు మరో గొప్ప గౌరవం లభించింది. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె.యన్.టి.యు హైదరాబాద్) పాలకమండలి సభ్యు నిగా ఆయనను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామకం ఆయన విద్యారంగానికి చేసిన విశిష్ట సేవలకు ప్రతిఫలం. గత రెండున్నర దశా బ్దాలుగా ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలను కేంద్రంగా చేసు కుని డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను విజయవంతంగా నడిపిస్తూ వేలాది మంది విద్యార్థులను ప్రతిభావంతులు గా తీర్చిదిద్దిన ఆయన సేవలు విశేషమైనవి. 1996 నుండి విద్యా రంగంలో నిరంతరంగా శ్రమిస్తూ, నాణ్య మైన విద్యను అందించడంలో ఆయన చూపిన పట్టుదల ప్రశంసనీయం. "కృషితో నాస్తి దుర్భిక్షం" అనే సూత్రాన్ని జీవితంలో ఆచరిస్తూ, క్రమశిక్షణతో, తపనతో విద్యా సంస్థలను అభివృద్ధి చేసి అనేక తరాలకు వెలుగునిచ్చిన ఆయనకు ఈ నియామకం తగిన గౌరవం. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు జె.యన్.టి.యు పాలకమండలి సభ్యునిగా నియమితులవడంపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజ మాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి. అవిభక్త ఖమ్మం జిల్లాకు ఇది గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యాసంస్థల గవర్నింగ్ బాడీ సభ్యులు, డైరెక్టర్లు అట్లూరి వెంకటరమణ, శ్రీరామినేని చలపతిరావు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి. గోపాల్, వి. రామారావు, డాక్టర్ నయీం పాషా, హెచ్ఓడీలు డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, ఐ. నరసింహారావు, డి. రమేష్, విజయలక్ష్మి, అనిత, జయమ్మ తదితరులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### సిబిఎస్ఇ పది ఫలితాలలో ఆలిండియా ర్యాంకు సాధించిన

## న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

**వైరా జనంసాక్షి**
ఏప్రిల్ 16న సిబిఎస్ఇ బోర్డు బుధవారం విడుదల చేసిన పది ఫలితాలలో వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థి రెడ్డెం విజయ భాను రెడ్డి 500 మార్కులకు గాను 493 మార్కులు సాధించి ఆలిండియా ఆరవ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదటి ర్యాంక్ ను సాధించటంతో పాటుగా, దామ గౌతమి (486), కోచర్ల జేసుస లైసా (485), భాగం లక్ష్మీ ప్రశాంతి (469), సుధా హరిణి (468), ఏ రాణా ప్రతాప్ (465), శీలం నర్మదా (464), పది మాల ఓంకార్ భార్గవ్ (461), బాణాల. మహేశ్వ రి (461), దండాల నాగ విహాంగ్(461) వంటి అద్భుతమైన మార్కులు సాధించి నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేష్ రావు గారు, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే బానోతు రాందాస్ నాయక్ గారు విద్యార్థులను అభినందిస్తూ, సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే బానోతు రాందాస్ నాయక్ గారు మాట్లాడుతూ వైరా డివిజన్ లో న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చదువుకొని ఆలిండియా ర్యాంకు సాధిం చడం వైరాకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపుని సాదించినారని, భవిష్య త్తులో కూడా క్రమశిక్షణ కలిగి పట్టుదలగా చదివి జీవితంలో అత్యున్నత శిఖరాలు అధి రోహించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు గారు మాట్లాడుతూ సి.బి.ఎస్.ఇ. పది ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించడమే కాకుండా 100 శాతం ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణం. దీనికి విద్యార్థులు అహర్నిశలు కష్టపడి అద్భుత విజయాలను అందుకున్నారు. అదే విధంగా భవిష్యత్తులో మెయిన్?స , నీట్ , ఇఏపిసిఇటీ వంటి పోటీ పరీక్షలలో కూడా అద్భుత ఫలితాలను సాధించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే బానోతు రాందాస్ నాయక్ గారు, కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు గారు, ప్రిన్సిపల్ షాజీ మాథ్యూ, ఏవో నరసింహారావు గార్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు





# త్రివేణిలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు ప్రతి సామాన్యుడు యొక్క బాధ్యత అని అలాగే రోడ్డుమీద ప్రయాణించే ప్రతి ఒక్కరు కూడా రవాణా శాఖ వారు సూచించే ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణం చేసినట్లయితే సుఖవంతమైన సురక్షితమైన ప్రయాణం చేయగలుగుతారు అని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఈ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ప్రతిఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం గురించిఅవగాహన కల్పించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహిస్తూ, ర్యాలీలు, పోస్టర్ల ప్రదర్శన, ఇలా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండేలా చేస్తామని, అలాగే ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం సుఖమయం అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి మరియు సామాన్య పౌరునికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం జనవరి 11 నుండి 17 వరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు అని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా రోడ్డు మీద వేగనియంత్రణ సీట్ బెల్ట్ ధరించడం హెల్మెట్ ధరించడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం చేస్తూ ప్రయాణం చేసినట్లయితే రోడ్డు ప్రమాదాల బారి నుండి మనల్ని మనం కాపాడుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఓల్డ్ బస్టాండ్ మేనేజర్ సతీష్, న్యూ బస్ స్టేషన్ మేనేజర్ రాంబాబు డిపో కంట్రోలర్ రవీంద్రనాథ్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

## ఈ నెల 19న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఈ నెల 19న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7,11,19 విభాగాలలో బాలబాలికలకు చెస్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గందూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో విజేతలను హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విజేతలకు షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎల్.సతీష్ కుమార్ సెల్ నెంబర్ 9394753343 సంప్రదించవచ్చని తెలిపారు.

## చింతలపాలెంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్(ఎడి సర్వేలెన్స్) శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్వో రామకృష్ణారెడ్డి,ఎంపీడీవో రామచంద్రయ్య,ఎంపీవో భూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లు ,ఏవో శశాంక్,ఎంఈఓ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ సైదయ్య,ఏపీఎం శేషయ్య,ఉపసర్పంచ్ లు,పోలీస్ డిపార్ట్మెంట్,గ్రామపం చాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు సరిత,వీణతో పాటు ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,అంగన్వాడీలు ,వీవోఏలు హాజరయ్యారు. ఈ సందర్భం గా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన పథకాలు అమలు విధానం మరియు ప్రగతి వివరాలను ప్రజలకు వివరిం చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ నాయకులు నరాల కొండారెడ్డి ,నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, సన్న బియ్యం,ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,గ్యాస్ సబ్సిడీ,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,రైతు భరోసా రూ.6000, మహిళా సంఘాల కు భారీ రుణాలు,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న అధికారులు, ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిం చి,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# సోమ్లా నాయక్ ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**



ఎదులాపురం మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ్లా నాయక్ ని స్థానిక సత్యనారాయణ పురం చిన్నతండా నివాసం లో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం పరామర్శించారు. అనంతరం ఆరోగ్య విషయాలు, యోగ క్షేమాలను అడిగి తెలుసు కొని, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,కౌన్సిలర్లు బానోత్ భాస్కర్, బానోత్ దివ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్ నాయక్, ఉత్తేజ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాల తొలగింపుకు ముందడుగు

○ప్రధాన రహదారిపై అక్రమ నిర్మాణాలు తొలగించాలని కీలక ఆదేశాలు జారీ..
○భవన యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని..
○గడువులోగా స్పందించని పక్షంలో మున్సిపల్ చట్టాల ప్రకారం తొలగిస్తామని స్పష్టం..



**చండూరు, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** చండూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై ప్రజల రాకపోకలకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు ప్రక్రియ వేగవంతమైంది. గురువారం ఉదయం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారుల క్షేత్రస్థాయి పర్యటన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్పర్సన్ భూతరాజు దాశరథ,10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ పాల్గొన్నారు. వీరితో పాటు వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ ఏ.ఈ, లైన్మెన్లు కలిసి ప్రధాన రహదారి పొడవునా పర్యటించి, విద్యుత్ లైన్ల మార్పిడికి అడ్డుగా ఉన్న సమస్యలను గుర్తించారు. భవన యజమానులకు హెచ్చరిక పరిశీలన అనంతరం అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న భవన నిర్మాణాలను సంబంధిత యజమానులు వారం రోజుల్లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. గడువులోగా స్పందించని పక్షంలో మున్సిపల్ చట్టాల ప్రకారం కార్యాలయ సిబ్బంది ద్వారా ఆ నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మున్సిపల్ యంత్రాంగం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రహదారి విస్తరణ, విద్యుత్ సౌకర్యాల మెరుగుదలకు పట్టణ ప్రజలు సహకరించాలని, అధికారులు ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ పర్యటనతో చండూరు ప్రధాన రహదారి సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట నిరసన

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై టీజీఈజెఏసి సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట నిర్వహించే నిరసన కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీజీఈ జేఏసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ ఎస్ కె.జానీమియా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తంగేళ్ల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల రెండవ పిఆర్సి 51 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని, జూన్ 2 లోపు నివేదిక తెప్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు 13వేల కోట్ల బకాయిలు ఏక మొత్తంగా విడుదల చేసే పెన్షనర్ల ఇబ్బందులు తొలగించడంతో పాటు ఆరోగ్య కార్డులు అమలు చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. మరో 64 పెండింగ్ అంశాల పరిష్కారానికి నేటి మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల వరకు నల్ల బ్యాడ్జిలతో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈ జేఏసీ కో చైర్మన్లు ఎన్.సోమయ్య, పుప్పాల వీరన్న, పబ్బతి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ అధికారుల సంఘం సెక్రటరీ పాండు నాయక్, రవికుమార్, కో చైర్మన్ నిమ్మల శ్రీనివాస్,దండ శ్యాంసుందర్ రెడ్డి,భూపతి వెంకన్న, డిప్యూటీ సెక్రటరీ దున్న శ్యామ్,లక్మపాక ప్రవీణ్, డాక్టర్ బట్టు గోపి, కోశాధికారి ఆకాష్ వర్మ, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి కృష్ణ, సైదులు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### కాపర్తి మణికంఠ కుమార్ శెట్టి



**మునగాల, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, పోలీసులకు ప్రతిఒక్కరూ సహకరించాలని మాధవరం గ్రామ యువ నాయకుడు కాపర్తి మణికంఠ కుమార్ శెట్టి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మాధవరం గ్రామంలోని ప్రధాన కూడళ్లలో పాఠశాలలు, మలుపులు తిరిగే వద్ద వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. వాహనదారులకు రాత్రి వేళల్లో ప్రయాణం సురక్షితంగా ఉండటానికి గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట హైమాస్ట్ లేదా సోలార్ విద్యుత్ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో రాజకీయాలకతీతంగా వాహనదారులు భద్రత ప్రమాణాలు పాటించాలని కోరారు.

## సీతమ్మలాంటి సీతక్క మీద అసత్య ఆరోపణలు మానుకోవాలి

### - ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు గోగుల లక్ష్మణ్



**మునగాల, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చొరవతో అంగన్వాడి టీచర్లకు చేయూతనిస్తూ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడాన్ని జీర్ణించుకోలేక, మంత్రి సీతక్క మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నె క్రిశాంక్ దిష్టిబొమ్మను గురువారం మునగాల మండలం కేంద్రంలో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోగుల లక్ష్మణ్ మాట్లాడుతూ, మంత్రి సీతక్క మీద ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తోందని ఆరోపించారు. అలాగే స్కాములు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం, దోచుకోవడం బిఆర్ఎస్ నాయకుల నైజమని తీవ్రంగా విమర్శించారు.

## పంచాయితీ కార్యదర్శులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్

### ఆమెపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సునీతకు వినతి పత్రం



**నూతనకల్ ఏప్రిల్16(జనంసాక్షి)** మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొనగా వారి వారి శాఖల వారీగా ప్రగతి నివేదిక వివరిస్తూ ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్యకళ తన శాఖ ప్రగతి నివేదికను వివరిస్తూ గ్రామస్థాయిలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం గాని రికార్డులను పరిశీలించే అధికారాలు పంచాయతీ కార్యదర్శులకు లేవని వారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అని ఐసిడిఎస్ ఉద్యోగులు అంగన్వాడీ టీచర్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులని పంచాయతీ కార్యదర్శుల స్థాయి మాకంటే చిన్న స్థాయి అని అగౌరవంగా సర్వసభ్య సమావేశంలో అందరూ సర్పంచులు ఉన్నతాధికారుల ముందు మా హక్కులను హరించిందని మండల పంచాయతీ కార్యదర్శులు అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీతకు సూర్యకళ పై ఫిర్యాదు చేశారు ఆమెపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న శంకర్ కు ఘన సత్కారం

### పోచంపల్లిలో ఉత్సాహంగా అభినందన సభ



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే 'దళిత రత్న' అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రధాన అనుచరుడు సోమారం శంకర్ మాదిగకు పోచంపల్లి మండల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఘన సన్మానం నిర్వహించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఏప్రిల్ 14న నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో భాగంగా దళిత అభ్యున్నతికి శంకర్ చేసిన విశేష సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందజేసింది. అనంతరం పోచంపల్లికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపీ రజక మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో సోమారం శంకర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఈ అవార్డు శంకర్ కృషికే కాకుండా సామాజిక ఉద్యమాలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్లాస్వామి, సర్పంచ్ పేరుమండ్ల మహాలక్ష్మి దానయ్య, మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, పట్టణ అధ్యక్షులు పోతగాళ్ళ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, నాయకులు కుక్కస్వామి, బొడ్డు యాదయ్య, కుక్క కుమార్, వంగూరు స్వామి, కొండమడుగు రవి, మచ్చ నరసింహ, సిరిపంగి మహేష్, పెద్దల కుమార్, ఏర్పుల రమేష్, కుక్క బిక్షపతి, సిరిపంగి ఐలయ్య, కంజర్ల గణేష్, మీసాల నరేష్, పెరుమాండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**కనగల్లు, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మండలంలోని జి ఎడవల్లి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ గురువారం సాయంత్రంపరిశీలన చేశారు. ధాన్యం కొనుగోలు లో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలపై రైతుల ఫిర్యాదు మేరకు అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూన్న క్రమంలోధాన్యాన్ని తూకం వేసిన వెంటనే లారీల లో ఎగుమతి చేసి మిల్లర్ల వద్దకు పంపిన ధాన్యాన్ని తాలు, తరుగు పేరుతో దిగుమతి చేయడంలో ఆలస్యం చేస్తూ మిల్లు యాజమాన్లు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ వరి పంట కోత దశలో నే సుడిదోమ ఆశించి (మెడ విరుపు వ్యాధి) తో పంటను నష్టపరచడమే కాకుండా ఎక్కువ వడ్లలో నాణ్యత కోల్పోయి వడ్లను ఆరబెట్టడంతో ఎండకు ఒట్టిపై తెలుపు రంగుగా మారి తాలు ఎక్కువ కనిపిస్తుందని, మండలంలో వరి పంట దిగుబడి పెద్ద మొత్తంలో పెరిగినందున మండలానికి స్వతహాగా రెండు మిల్లులను కేటాయించి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా మిల్లర్లతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి, ఎస్సై రాజీవ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పి వెంకటేశం,, సివిల్ సప్లై, మార్కెటింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాల పై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భం గా, పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో. రోడ్డు భద్రత నిబంధనలు నియమాలపై"రోడ్డు భద్రత ప్రతిజ్ఞ" చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థులు,యువకులు అనేకమంది అవగాహన లోపంతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నారని విద్యార్థులు పాఠశాలకు తదితర రాకపోకలకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రయాణించాలని, 18సం. వయస్సు తర్వాత డ్రైవింగ్ లైసెన్సు పొందిన పిదప మాత్రమే డ్రైవింగ్ కొరకై ప్రయాణాలకు వాహనాలు ఉపయోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

- ఐకేపీ కేంద్రానికి కరెంటు ఏది? కోయలపాడు సర్పంచ్ పందిరి మారయ్య నిలదీత
- అంగన్‌వాడీ బాటపై తాసిల్దార్‌ను ప్రశ్నించిన ధర్మాపురం సర్పంచ్ కొత్త దశరథ
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు ఇంచార్జ్ ఎంపీడీవో సంగీత హెచ్చరిక
- ఎంఆర్‌సీ భవనంలో వాడివేడిగా 99 రోజుల ప్రణాళిక సమీక్షా సమావేశం





**మాడుగులపల్లి, ఏప్రిల్ 16( జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో గురువారం నిర్వహించిన 99 రోజుల ప్రణాళిక సమీక్షా సమావేశం అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య జరిగిన వాదోపవాదాలతో వాడివేడిగా సాగింది ఇంచార్జ ఎంపీడీవో సంగీత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు వివిధ శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తుండగా, ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లోని సమస్యలను ప్రస్తావిస్తూ అధికారుల తీరును ఎండగట్టారు.సమావేశంలో ధర్మాపురం సర్పంచ్ కొత్త దశరథ మాట్లాడుతూ గత రెండు నెలలుగా అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే బాటను మూసివేసినా తాసిల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై తాసిల్దార్ సామర సరోజ పావని స్పందిస్తూ బాట సమస్య పరిష్కారానికి సర్వే చేయాలని ఇప్పటికే ఆదేశించామని, అయితే ఈ విషయంపై సర్వేయర్‌కు మెమో జారీ చేశామని వెల్లడించారు రెండు మండలాలకు ఒకరే సర్వేయర్ ఉండటం వల్ల జాప్యం జరిగిందని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అభంగాపురం ఉపసర్పంచ్ జానయ్య మాట్లాడుతూ మండల అధికారులు ప్రజాప్రతినిధుల ఫోన్లు కూడా ఎత్తడం లేదని ఫిర్యాదు చేశారు దీనిపై ఇంచార్జ్ ఎంపీడీవో సంగీత తీవ్రంగా స్పందిస్తూ ప్రజాప్రతినిధులు గానీ, బాధితులు గానీ ఫోన్ చేసినప్పుడు అధికారులు తప్పనిసరిగా స్పందించాలని ఆదేశించారు ఫోన్లు ఎత్తకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు ఐకేపీ కేంద్రానికి కరెంటు కనెక్షన్ ఇవ్వాలని కోయలపాడు సర్పంచ్ పందిరి మారయ్య నిలదీయగా నిబంధనల ప్రకారం డీడీ (ఆఅ) తీస్తేనే కనెక్షన్ ఇస్తామని ఎలక్ట్రికల్ ఏఈ మణిదీప్ స్పష్టం చేశారు సిత్యా తండా సర్పంచ్ రాయారపు ఉమా తమ గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించాలని కోరగా జిల్లా అధికారుల నుంచి పర్మిషన్ తీసుకొని ప్రారంభోత్సవం చేసుకోవచ్చని ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సూచించారు మాడుగులపల్లి సర్పంచ్ అరూరి నరేష్ ఫిర్యాదుపై ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి స్పందిస్తూ ఆయా, టీచర్ల మధ్య వివాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు భీమనపల్లి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కుక్కలు కోతుల చాలా ఉన్నాయి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు వాటికి సంబంధించి ఏదైనా చర్యలు తీసుకుంటే బాగుండు అని అధికారులను కోరారు ఈ సమస్యపై పశు వైద్యశాల డాక్టర్ వినయ్ జోక్యం చేసుకొని గ్రామం వారు సహకరిస్తే వాటిని నియంత్రించే ప్రక్రియ చేపడతామని అన్నారు సమావేశంలో భాగంగా ఎస్సై కృష్ణయ్య అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన కల్పించి, అధికారుల చేత, ప్రజాప్రతినిధుల చేత రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో ఎంఈఓ వెంకటమ్మ, ఏఈలు మధు, మణిదీప్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పశువైద్యుడు వినయ్ కుమార్, పలువురు సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

